నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

మంగళవారం 7 నవంబర్ 2023
TUESDAY, NOVEMBER 7, 2023 | MEDAK | పేజీలు : 12 PAGES




కాట్రియాలలో భారీ ర్యాలీతో ప్రచారం చేస్తున్న పద్మాదేవేందర్‌రెడ్డి



# ఆలోచించి.. ఓటేయండి

## ఆడబిడ్డగా ఆదరించండి

ఆలోచించి ఓటేయాలని, ఆడబిడ్డగా తనను మరోసారి ఆదరిస్తే మరింత అభివృద్ధి చేస్తానని మెదక్ బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం రామాయంపేట మండలం లక్ష్మాపూర్, బాపనయ్య మోత్కులతండా, కాట్రియాల, కాట్రియాల తండా, దంతెపల్లి, కిషన్‌తండా, తీన్ నెంబర్ తండాల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మైనంపల్లికి ఓటేస్తే చిక్కడు, దొరకడన్నారు. ఆడబిడ్డగా ఆదరించి నన్ను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడడంతో పాటు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని హామీ ఇచ్చారు. – రామాయంపేట రూరల్, నవంబర్ 6

### మెదక్‌ను మరింత అభివృద్ధి చేస్తా

- మైనంపల్లికి ఓటేస్తే చిక్కడు.. దొరకడు.
- కాంగ్రెస్‌ది కుర్చీల కొట్లాట
- కాంగ్రెస్ వస్తే కరెంటు కష్టాలు తప్పవు
- కర్ణాటక పరిస్థితి ఇక్కడ రావొద్దు
- దేశంలో 24గంటల కరెంటు ఇచ్చే ఏకైక రాష్ట్రం తెలంగాణ
- దివ్యాంగులకు రూ.4,016 పింఛన్ పెంచిన ఘనత కేసీఆర్‌దే
- మెదక్ బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి

8




నర్సాపూర్‌లో ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశంను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి

# కాంగ్రెస్‌కు 30 సీట్లు కూడా రావు

## బీఆర్‌ఎస్ హయాంలో కురుమలకు లబ్ధి

- సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోనే కులవృత్తులకు పూర్వవైభవం
- ఏ ముఖ్యమంత్రికి ఈ పథకాల అమలు సాధ్యం కాలేదు
- సునీతారెడ్డికి కురుమలు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలి
- రూ.40 లక్షలతో కురుమ సంఘ భవన నిర్మాణం
- కురుమల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం

8

ప్రాణాన్ని పణంగా పెట్టి సీఎం కేసీఆర్ తెలంగాణ తెచ్చారు..

# ఆసరా.. ఆర్థిక ధీమా

### మెదక్ జిల్లాలో 1,16,604 ఆసరా పింఛన్లు

- వృద్ధులు 39,871 మంది, దివ్యాంగులు 8544, వితంతువులు 46,166 మంది
- భర్త చనిపోతే భార్యకు 'ఆసరా' వర్తింపు
- గతంలో రూ.200 పింఛన్.. ఇప్పుడు రూ.2.016
- ఆర్థిక ధీమా.. సామాజిక భద్రత కల్పిస్తున్న పింఛన్లు

మధ్య పేజీల్లో..

**అభాగ్యుల పాలిట** ఆసరాగా మారి వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నది ఆసరా పింఛన్. వృద్ధులకు చేతికర్ర వలే ఊతమిస్తున్నది. దివ్యాంగులు దిగులు చెందకుండా వారికి సీఎం కేసీఆర్ లాంటి పెద్దన్న ఉన్నాడన్న భరోసా కల్పిస్తున్నది. బతుకు జీవుడా అంటున్న వితంతువులు, ఒంటరి మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తూ, ముందడుగు వేసేందుకు ధైర్యాన్ని కల్పిస్తున్నది ఆసరా పింఛన్. సమైక్య పాలనలో పింఛన్‌దారుడు చనిపోతేనే ఆ పింఛన్ కొత్తవారికి ఇచ్చేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. అర్హులందరికీ పింఛన్ అందిస్తూ ప్రభుత్వం ఆర్థిక ధీమా, సామాజిక భద్రతను కల్పిస్తున్నది. – మెదక్ (నమస్తే తెలంగాణ), నవంబర్ 6



రామాయంపేటలో మాట్లాడుతున్న ముదిరాజ్ మహాసభ జాతీయ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్

# బీఆర్‌ఎస్ గెలిస్తే మరింత అభివృద్ధి

## బీఆర్‌ఎస్‌ను మళ్లీ అధికారంలోకి తేవాలి

- ఆర్థిక, సామాజికాభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి
- ముదిరాజ్‌లకు పెద్దపీట వేసిన సీఎం కేసీఆర్
- ముదిరాజ్ మహాసభ జాతీయ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్
- రామాయంపేటలో పర్యటన

నిపుణ IV

8

# కాంగ్రెస్‌కు ఓటేస్తే చీకట్లే

## మూడు గంటల కరెంట్ కావాలా..

- 24 గంటల కరెంట్ కావాలా?
- సౌభాగ్యలక్ష్మి పథకంతో ప్రతి ఆడబిడ్డకూ నెలకు రూ.3000
- నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి
- కొప్పోల్‌లో పూజలు చేసి ఎన్నికల ప్రచారం ప్రారంభించిన ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి